A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

సంచిక :01 సంపుటి : 164 ఆదివారం 14 జనవరి 2024 పేజీలు 4. వెల :4 /

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# రాంగోపాల్ వర్మకు మరో ఎదురుదెబ్బ.

**- వ్యూహం సినిమాను ఓటీటీలోనూ విడుదల చేయొద్దన్న కోర్టు.**





ఆంధ్ర ప్రగతి హైదరాబాదు జనవరి 13:
వ్యూహం సినిమాలో చంద్రబాబును కించపరిచేలా సీన్లు ఉన్నాయంటూ కోర్టుకెక్కిన నారా లోకేశ్
వ్యూహం సినిమాపై తీర్పును 22కు వాయిదా వేసిన తెలంగాణ హైకోర్టుఆన్‌లైన్, ఓటీటీ, ఇంటర్నెట్ వేదికల్లోనూ విడుదల చేయొద్దన్న హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టువ్యూహం సినిమా విషయంలో దర్శకుడు రాంగోపాల్ వర్మకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. కోర్టు తీర్పు నేపథ్యంలో సినిమా విడుదల ఇప్పటికే వాయిదా పడింది. ఈ సినిమాలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని కించ పరిచేలా సన్నివేశాలు ఉన్నాయంటూ ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడంతో సీబీఎఫ్‌సీ జారీ చేసిన సర్టిఫికెట్‌ను నిలిపి వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్వర్వులపై వ్యూహం సినిమా నిర్మాత కోర్టును ఆశ్రయించారు. విచారణ ముగియడంతో నిన్నటికి తీర్పును వాయిదా వేసిన కోర్టు.. నిన్న మరోమారు వాయిదా వేస్తూ ఈ నెల 22న తీర్పును వెలువరిస్తామని తెలిపింది. మరోవైపు, వ్యూహం సినిమాను ఓటీటీ, ఆన్‌లైన్, ఇంటర్నెట్ వేదికల్లోనూ విడుదల చేయవద్దని నిన్న హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఆదేశించింది

# ఈనెల 16న ఏపీకి రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 13:
ఈ నెల 16న ఏపీకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్నారు. అయితే%ా% ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఈనెల 16న శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రంలో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు పటిష్టమైన భద్రతా చర్యలతో పాటు పర్యటన విజయవంతానికి కట్టుదిట్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
తాత్కాలికంగా ఖరారైన ప్రోగ్రాం ప్రకారం ఈనెల 16న మధ్యాహ్నం ప్రధాని పాలసముద్రం చేరుకుని స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్న పిదప అదే రోజు సాయంత్రం తిరిగి వెళ్ళనున్నారని తెలిపారు. కావున ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా కలెక్టర్,ఎస్పీలను సిఎస్ ఆదేశించారు. అదే విధంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిందిగా వర్చువల్ గా పాల్గొన్న డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డికి చెప్పారు.

# 16వ తేదీ చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 13:
స్కిల్ డెలవప్‌మెంట్ కేసులో తనపై చట్ట విరుద్ధంగా కేసు నమోదు చేశారని తనకు 17ఏ సెక్షన్ వర్తిస్తుందని చంద్రబాబు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై తీర్పును సుప్రీంకోర్టు మంగళవారం ఇవ్వనుంది. జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఈ తీర్పును ఇవ్వనుంది. గతంలో విచారణ పూర్తయిన తర్వాత అక్టోబర్ 20వ తేదీన తీర్పును రిజర్వ్ చేశారు.
ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో అవినీతి జరిగిందని సీఐడీ కేసు పెట్టింది. మొదట ఎఫ్ఐఆర్ లో పేరు లేకపోయినప్పటికీ అర్ధరాత్రి అరెస్టు చేసి ఆ తర్వాత ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు నమోదు చేశారు. తర్వాత మరో నాలుగు కేసులు పెట్టారు. ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ ను హైకోర్టు తిరస్కరించింది. ఆ కేసులోనూ చంద్రబాబు సుప్రీంకోర్టుకు వెళ్లారు. మరో మూడు కేసుల్లో చంద్రబాబుకు ఇటీవలే ముందస్తు బెయిల్ వచ్చింది. స్కిల్ కేసులో ఇప్పటికే పూర్తి స్థాయి బెయిల్ వచ్చింది. ఆ బెయిల్ తీర్పులో న్యాయమూర్తి చిన్న ఆధారం కూడా సీఐడీ చూపించలేదని తెలిపింది.
క్వాష్ పిటిషన్ తీర్పు చంద్రబాబుకు అనుకూలంగా వస్తే.. ఆయన పై పెట్టి నకేసులన్నీ అక్రమం అని తేలుతాయి. కోర్టుల్లో ఉన్నవన్నీ తేలిపోతాయి. అయనను అక్రమంగా అరెస్టు చేసినట్లుగా తేలిపోతుంది. ఒక వేళ చంద్రబాబుకు 17ఏ వర్తించదని సుప్రీంకోర్టు చెబితే మాత్రం విచారణ ప్రక్రియ కొనసాగుతుంది. చంద్రబాబును అరెస్టు చేయాలనుకుంటే కొత్త కేసులు నమోదు చేసి అరెస్టు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. ఏపీ ప్రభుత్వం గాల్లో కేసులు పుట్టించి కావాలనుకున్న వారిని అరెస్టు చేసేస్తోంది. చంద్రబాబును ఎన్నికల ప్రక్రియకు దూరం చేయాలన్న కుట్రతోనే కేసులు పెట్టారని ఇప్పటికీ స్పష్టమయింది.

# గుంటూరు ఎంపీ గల్లా వైసిపిలోకి..??

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 13:
ఏపీ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి.
ఇప్పటికే విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నాని వైసీపీలో చేరడం దాదాపు ఖాయం కాగా తాజాగా గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ సైతం వైసీపీ తీర్థం పుచ్చు కోనున్నారనే ప్రచారం జరుగుతోంది. 2014, 2019లలో రెండు సార్లు గుంటూరు నుండి ఎంపీగా గెలిచిన గల్లా ఈ సారి పోటీకి విముఖత చూపిస్తున్నారు. అయితే ఈసారి గల్లా పోటీ చేయరని భావిస్తున్న తరుణంలో వైసీపీ సీనియర్ నేత,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించు కుంది. జగన్ కి అత్యంత సన్నిహితుడు చెవిరెడ్డి. ప్రస్తుతం రాజకీయ పరిణాలు ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లతో సాగుతున్న తరుణంలో గల్లా – చెవిరెడ్డి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలోనే సీఎం జగన్‌తో గల్లా భేటీ అవుతారని వైసీపీలో చేరిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ప్రచారం జరుగుతోంది. వైసీపీ నుండి గుంటూరు సీటు ఇస్తారని టాక్ నడుస్తోంది. జగన్ సర్కార్ గల్లా కుటుంబానికి చెందిన అమరరాజాపై గురి పెట్టిందో జయ్‌దేవ్ పూర్తిగా సైలెంట్ అయ్యారు. తన వ్యాపారాలను తెలంగాణ,తమిళనాడుకు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత తన అనుచరగణంతో సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకుంటా రని ప్రచారం జరుగుతోంది. మరి గల్లా నిజంగా వైసీపీలో చేరుతారా..?లేదా రాజకీయాలకు స్వస్తీ పలికినట్లేనా అన్నది మరికొద్ది రోజుల్లో క్లారిటీ రానుంది.





# చంద్రబాబు పవన్ కళ్యాణ్ కీలక భేటీ..

**- సీట్ల సర్దుబాటు కోసం చర్చలు.!**

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 13:
ఎన్నికలు దగ్గర పడే కొలది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎన్నికలకి మూడు నెలలు మాత్రమే సమయం ఉంది. దీంతో చాలామంది నాయకులు పార్టీలు మారుతున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసీపీ.. ఇన్చార్జిల మార్పుల పేరుతో విడుదల చేస్తున్న జాబితాలలో పేర్లు లేనివాళ్లు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ ఉన్నారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా కొంతమంది వైసీపీ పార్టీలో జాయిన్ అవుతున్నారు. వచ్చే ఎన్నికలకు తెలుగుదేశం జనసేన పొత్తు పెట్టుకోవడం తెలిసిందే.

# ఇక్కడ చెల్లని రుపాయి పక్క నియోజకవర్గంలో చెల్లుతుందా.?



ఆంధ్ర ప్రగతి విజయవాడ జనవరి 13:
ఆ ఎద్దు మంచిదైతే ఆ ఊరిలోనే అమ్ముడు పోతుందని పాత సామేత (క్షమించాలి పాత సామోత అన్నందుకు సామేత అనేది ఉరుకే పుట్ట లేదని పెద్దవారి అనుభవాల్లోంచి వచ్చినవే. ఆ సామేతలు ఏప్పుడు నిత్య యవ్వనమే ఏప్పటి సామజానికైన పని చేస్తాయి. అబ్బో సామేతలు గురించి చెప్పితే చేట భారతమే మనం విషయంలోకి వచ్చేద్దాం) నియోజకవర్గంలో పని చేయని వారిని తీసి వేయడం లేదా మార్చండం వంటి అమోఘమైన విచిత్ర విన్యాసాలతో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తలపెట్టి వాటిని వండి వార్చుతున్నారు. తన వాళ్ళను మరల గెలుపు బాట పట్టించాలని చూస్తున్నారు.
నియోజక వర్గ మార్పిడిని కనిపెట్టలేని స్థితిలో ఓటరు ఉన్నాడా ? పక్క నియోజక వర్గంలో పని చేయని ఎమ్మెల్యే అభ్యర్థిని ఇక్కడ ఓటు వేసి గెలిపిస్తే ఇక్కడ చక్కగా పని చేస్తాడని గ్యారంటి ఉంటుందా ?లిలిఅనే సందేహం సగటు ఓటరుకు కలుగుతుంది. ఇప్పుడు ఓటు వేసి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు తరువాత ఆఅభ్యర్థి మళ్ళా ఉంటాడా లేక మరల ట్రాన్స్ ఫర్ అవుతాడా?అనే సందేహం ఓటరుకు కలుగుతుంది. ఓటర్లందరు తమ ఓట్లను పక్క నియోజక వర్గాల్లో ట్రాన్సఫర్ చేయలేరు కదా? గతంలో ఆ నియోజక వర్గాల్లో ఓటర్లను పట్టించుకోకుండా ఉండే ఎమ్మెల్యే కోత్త నియోజకవర్గ ప్రజల్ని పట్టించు కుంటారా? అన్నదే ప్రశ్న సగటు ఓటరు మదిలో మెదులుతుంది. ఊరకనే అంటారా? ఆ ఎద్దు మంచిదైతే ఆ ఉళ్ళోనే అమ్ముడు పోతుందా అని పై సామేత ప్రకారం మన ఎమ్మెల్యేలు మంచి వాళ్ళు ఐతే ఆ నియోజక వర్గ ఓటర్లే గేలిపిస్తారు కదా?పక్క నియోజకవర్గానికి తరలింపు దేనికి అనే శంక ఉదయిస్తుంది. అంటే సరిగ్గా పని చేయని ఎమ్మెల్యేలనును తీసుకోచ్చి నెత్తిన రుద్దుతామంటే ఓటర్లను మోసం చేయడమే.
జగన్మోహన్ రెడ్డిని చూసే 151 సీట్లు
వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడుగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూసే గత ఎన్నికల్లో ఓటు వేశారని వైసిపి మంత్రులు,ఎమ్మలేలు అనేక సందర్భంల్లో చెప్పారు అది నిజం కూడ. ఇప్పుడు ఎమ్మెల్యేల పని తిరుబాగోలేక మార్చుతున్నామని చెప్పడం హస్యస్పదం కదా? గతంలో ఎమ్మెల్యేలు వద్దకు అనేక సమస్యలపై ప్రజలు వచ్చే వారు ఆసమస్యలను ఎమ్మెల్యేలు పరిష్కరించేవారు దాని వలన ఎమ్మెల్యేలకు స్థానిక సమస్యలపై అవగాన కలిగి ఉండేది. ఆ సమస్యలను చట్ట సభలలో పెట్టి అమోదించేవారు. ఆ సమస్యలను పరిష్కరించే నాయకుల పట్ల ఓటర్లు కృతజ్ఞత భావంతో ఓట్లు వేసే వారు అందువలన ప్రజలతో మంచి తత్సంబందాలు కలిగి ఉండే వారు. ప్రజాస్వామ్యం ఫరిఢవిల్లేది. కానీ నేడు కొంతమంది ఎమ్మెల్యే పని తీరు సెటిల్మెంట్లు,భూకబ్జాలు,మట్టి,ఇసుక ,మైనింగ్ కాంట్రాక్టర్ల అవతారం దాల్చుతున్నారు. వారికి ప్రజలతో ఏం పని వారి సమస్యలను ఎంత వరకు తీరుస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎమ్మలేలు ఏవిధంగా పని చేస్తారు. ప్రజలు ఏవిధంగా గుర్తిస్తారు?
కాబట్టి ప్రజలు ప్రతిది గమనిస్తునే ఉంటారు. ప్లేసు మార్చితే ఫేటు మారుతుందనేదా? మిలియన్ డాలర్ల ప్రశ్న ఓటరు ఇది కూడ గ్రహించ లేని తెలివి తక్కువ వాడా ఓటరు.
ఏది ఏమైనా పక్క నియోజకవర్గంలో చెల్లని రుపాయని చీకట్లో ఓటరు గుర్తించక ఓటు వేయవచ్చు లక్కు చిక్క వచ్చు మాజీ ఎమ్మెల్యేల ఫేటు మారి తాజాఎమ్మెల్యే గా గెలవవచ్చు.

## ముచ్చుమర్రి సబ్-ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆ ర్.జయ శేఖర్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.జయ శేఖర్ సాధారణ బదిలీలో భాగంగా కర్నూల్ జిల్లా ఆదోని 3 టౌన్ పోలీసు స్టేషన్ నందు సబ్-ఇన్స్పెక్టర్ గా పనిచేస్తు నంద్యాల జిల్లా ముచ్చుమర్రి పోలీసు స్టేషన్ కు బదిలీ అయిన ఆర్.జయ శేఖర్ నేడు ముచ్చుమర్రి పోలీసు స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి గారిని జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## జనవరి 15 వ తేదీ న జిల్లా పోలీసు స్పందన కార్యక్రమం తాత్కలిక రద్దు.

### -జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:
సోమవారం సంక్రాంతి పండుగ సందర్భముగా నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు స్పందన కార్యక్రమము"ను తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో (బొమ్మలసత్రం దగ్గర) జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమము కు రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు స్పందన కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలియజేశారు .

## సంక్రాంతి పండుగకు అక్కా,చెల్లెమ్మలు సంతోషంగా ఉండాలి.

**-3 వేల మందికి చీరెలు పంపిణీ నంద్యాల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:
సంక్రాంతి పండుగ కు అక్కా,చెల్లెమ్మలు సంతోషంగా ఉండాలని నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో వున్నా బీజేపీ కార్యాలయం,ఆసుపత్రి సమీపంలో మూడు వేల మందికి చీరెలు పంపిణీ చేశారు.వృద్దులు,మహిళలు మాట్లాడుతూ కొన్నేళ్లుగా రాజకీయాలకు అతీతంగా పండుగకు చీరెలు పంపిణీ చేస్తున్నారని అన్నారు.పట్టణంలో ఎందరో మహానుభావులు ఉన్నా పేదవారిని పట్టించుకునే వారు లేరన్నారు.వృద్దులు కలకాలం చల్లగా ఉండాలని దీవించారు.చీరెలు పంపిణీ చేస్తున్నారని విషయం తెలియడంతో మహిళలు పెద్ద సంఖ్యలో కార్యాలయం వద్దకు చేరుకున్నారు.వచ్చిన ప్రతి మహిళకు లేదనకుండా చీరెలు అందించారు.పట్టణంలో పలుప్రాంతాల్లో చీరెల కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కు చెందిన షబానా,స్వాతి,శిల్పా,జ్యోతి, కసెట్టి చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## 19 న కడప జిల్లా కమలాపురం లో రా...కదలిరా.. బహిరంగ సభ.

**-సైకో ప్రభుత్వాన్ని సాగనంపడమే లక్ష్యం.**

**-టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్.**

ఆంధ్ర ప్రగతి కమలాపురం జనవరి 13:
కడప జిల్లా కమలాపురంలో ఈనెల 19వ తేదీన తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న రా కదిలిరా కార్యక్రమానికి భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. శనివారం కమలాపురంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, కమలాపురం అసెంబ్లీ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి అధ్యక్షతన చంద్రబాబు పాల్గొనే బహిరంగ సభ విజయవంతం కోసం ఏర్పాట్లపై కార్యాచరణ సమావేశం నిర్వహించడం జరిగింది.కడప పార్లమెంటు టీడీపీ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు లింగారెడ్డి, మైదుకూరు అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్, టిడిపి జాతీయ మీడియా కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ



దీపక్ రెడ్డి, కడప టిడిపి నాయకుడు అమీర్ బాబు, మాజీ మంత్రి ఏరాస్ ప్రతాపరెడ్డి, బద్వేల్ రితేష్ రెడ్డి, ఇంకా పలువురు జిల్లా ప్రముఖ టిడిపి నాయకులు తో కలిసి రాష్ట్ర కార్యదర్శిగా, చంద్రబాబు గారి బహిరంగ సభ విజయవంతం కోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని చర్చించడం జరిగింది. సైకో ప్రభుత్వాన్ని సాగనంపడమే లక్ష్యంగా చంద్రబాబు బహిరంగ సభ విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేయాలని కార్యకర్తలకు నాయకులకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు దిశా నిర్దేశం చేశారు. అనంతరం చంద్రబాబు సభ వేదిక కోసం గ్రౌండ్ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు పాలన వస్తేనే ఆంధ్రప్రదేశ్ స్థితిగతులు మారుతాయని అన్నారు. స్వర్ణ యుగం పాలన రావాలంటే వైసీపీ రాతియుగ పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, జిల్లాలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:
నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పెటల్ నందు 5కోట్ల11లక్షల వ్యయంతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను శనివారం నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష ఘనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఇందులో భాగంగా సర్వజన హాస్పెటల్ నందు 1కోటి6లక్షలతో నూతనంగా నిర్మించిన బాలల సత్వర చికిత్స కేంద్రం, మెడికల్ కళాశాలలో 1కోటి50 లక్షలతో లెక్చరర్ హాల్ మరియు నూతన ఓపీ రిజిస్ట్రేషన్ సెంటర్లను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ ఛైర్మన్ పీపీ నాగిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ, హాస్పెటల్ సూపరింటెండెంట్ డా.వరప్రసాద్, డీసీహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.స్వర్ణలత, డా.మహబూబ్ బాష, కౌన్సిలర్లు సమ్మద్, తబ్రేజ్, వైసీపీ నాయకులు రహంతుల్లా, అమృతరాజ్, శివనాగిరెడ్డి, జలీల్ బాషా, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధానంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధి చేపట్టేందుకు అత్యధిక ప్రాధాన్యత వహించారన్నారు. వైద్య రంగంలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ హాస్పెటల్ నందు ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు దాదాపుగా 5కోట్ల11 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాన్నామన్నారు. ఇందులో నేడు సర్వజన హాస్పెటల్ నందు 1కోటి6లక్షలతో నూతనంగా నిర్మించిన బాలల సత్వర చికిత్స కేంద్రం, మెడికల్ కళాశాలలో 1కోటి 50 లక్షలతో లెక్చరర్ హాల్ మరియు నూతన ఓపీ రిజిస్టేషన్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, అలాగే స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బందిని అన్ని వేలలా అత్యవసర సేవలను అందించేందుకు అందుబాటులో ఉంచామన్నారు. నాడు ప్రభుత్వ హాస్పెటల్ ల పరిస్థితిని, నేడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో హాస్పెటల్ ల పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని వైద్య అధికారులను కోరారు. నేడు జరుగుతున్న వైద్యసేవల గురించి ప్రజలకు వీడియోల ద్వారా పలు మాధ్యమాల ద్వార అవగాహన కల్పించి వైద్య సేవల వినియోగం చేసుకొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరలో నంద్యాలలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. వైద్య సేవల్లో భాగంగా ప్రతి 50 వెల మంది జనాభా కలిగిన పట్టణ ప్రాంతాల్లో వైఎస్సార్ అర్బన్ సెంటర్లను ఏర్పాటు చేశామని, సీహెచ్సీల నిర్మాణం చేపడుతున్నామన్నారు. విలేజ్ క్లినిక్ లు, పీహెచ్.సీ లలో సౌకర్యాలను కల్పించి మరింత భలోపేత చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి వైద్య సేవలను, ప్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న కాలంలో నంద్యాల సర్వజన హాస్పెటల్ నందు అన్ని సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందించేందుకు చర్యను తీసుకుంటామని తెలిపారు. జగనన్న సురక్ష అనే బృహత్తర కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి ముందస్తుగా చికిత్సలను అందించేందుకు కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3వేలకు పైగా ఉన్న రోగాలకు చికిత్సలు, ఉచిత ఆపరేషన్లను నిర్వహిస్తున్నామని, అందుకుగాను 25లక్షల వరకు వైద్య చికిత్సలు వినియోగించుకొనే సౌలభ్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. నంద్యాల ప్రభుత్వ సర్వజన హాస్పెటల్ నందు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న వైద్యులకు, సిబ్బందికి, వైద్య అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలలలో ఉత్తీర్ణత సాధించి, నంద్యాల కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. భవిషత్తులో నంద్యాలలోనే అన్ని చికిత్సలకు వైద్య సేవలను అందించే రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు

## పట్టణంలోని 13, 14 వార్డులలోఅభివృద్ధి పనులు ప్రారంభించిన.-ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:
నంద్యాల పట్టణంలోని 13వ వార్డులో 26లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ లు, అలాగే 14వ వార్డులో 35 లక్షలతో డ్రైనేజ్ లను శనివారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మరియు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,మున్సిపల్ చైర్ పర్సన్ మభూన్నిసా, కౌన్సిలర్స్ విమలమ్మ, కాల్వ సరస్వతి, వార్డు ఇన్చార్జిలు సోమశేఖర్ రెడ్డి, నాగరాజు చేతులమీదుగా ఘనంగా ప్రాంభించి ప్రజలకు అంకితం చేయడం జరిగింది. అదేవిధంగా 14వ వార్డులో మరో45 లక్షలతో డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి పనులు వేగవంతంగా చేపడుతున్నామని, వాటి పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు డ్రైనేజ్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నంద్యాల పట్టణాభివృద్ధి ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, ప్రతి రోజు ఏదో ఒక వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అలాగే ప్రారంభోత్సవాలను చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సొంత స్థలంలో డ్రైనేజ్ ఏర్పాటుకు స్థలం అందించిన శివనాగిరెడ్డి ఉదారతకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. మాటలు చెప్పే వారిని నమ్ముతారా లేదా చేతల్లో పనులు చేసిన వారిని ప్రజలు నమ్ముతారో ఒక్క సారి ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని ఎమ్మెల్యే కోరారు. మరో మూడు నెలల కాలంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నంద్యాల నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నిర్ణయాలను తీసుకోవాలని, మోసపు మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మపద్దని, తాము ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చామన్నారు. మంచి చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు, నంద్యాల నియోజకవర్గ ప్రజలకు సేవలందించేందుకు మళ్లీ తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. నంద్యాలలో ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్ల సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసిచూపెడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పంషావలి, రామసుబ్బయ్య, ప్రసాద్ అయ్యా, నాగరాజు, 13వ వార్డు వైసిపి నాయకులు టివై శివయ్య ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చక్రవర్తి, సత్యమయ్య, గేలివి రామకృష్ణ ,మురళి తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిఏ శాఖ అధికారులమని వాహనదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ముఠా అరెస్ట్.

**-చెడు వ్యసనాలకు బానిసలు అయి డబ్బుల కోసం మోసం చేస్తున్న ముగ్గురు వ్యక్తులు.**

**-వారి వద్ద నుండి ఒక కారును, 2,200/- రూ. నగదును స్వాధీనం.**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం చింతకుంట గ్రామం సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద ఆర్టిఏ శాఖ అధికారులమని చెప్పి వాహనదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాను శనివారం టౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి అరెస్టు చేశారు. స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ఆళ్లగడ్డ డీఎస్పీ వెంకటరామయ్య గారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డకు చెందిన విల్సన్ కుమార్, దూదేకుల ఉసేనయ్య, చిన్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తులను అరెస్టు చేసి ఒక కారును, 2,200/- రూ. నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెంకట్రామయ్య తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలు అయి డబ్బుల కోసం మోసం చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ హుస్సేని, కానిస్టేబుల్ ఉదయ్ మునీశ్వర్, హెూంగార్డులు ప్రసాద్,ఓబులేసు, రుద్రుడు లను డీఎస్పీ వెంకటరామయ్య అభినందించారు. మీడియా సమావేశంలో టౌన్ రమేష్ బాబు, టౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి.

## -దివ్యాంగులకు సేవా కార్యక్రమం
## -గోళ్ల రాజేష్ సహకారంతో 20 మందికి చంక కర్రలు పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 13:
నంద్యాల పట్టణంలోని వికలాంగుల కార్యాలయంలో ఆర్యవైశ్య యువ రాజకీయ నాయకులు గోళ్ల రాజేష్ సహకారంతో 20 మందికి చంక కర్రలు ఆయన స్నేహితుడు ఎలుకూరి మురళీమోహన్ చేతులమీదుగా పంపిణీ చేశారు.

నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో గోళ్ళ రాజేంద్రప్రసాద్ (రాజేష్) సౌజన్యంతో 20వేల రూపాయల విలువ చేసే చంక కర్రలు 20 మంది దివ్యాంగులకు , ఐదు మంది పేద దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.ముందుగా మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీవీ సుధాకర్ రెడ్డి, కార్యదర్శి సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జోన్ చైర్మన్ చంద్రమోహన్, జిల్లా చైర్మన్ ఎం.పీ వి. రమణయ్య, ఎలుకూరి మురళీమోహన్,యూసుఫ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ స్థాపించిన అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ ద్వారా ప్రపంచంలోని అన్ని దేశాలలో వేలాది క్లబ్బుల ద్వారా లక్షలాది సభ్యుల చేత కోట్లాదిమందికి సేవా కార్యక్రమాలు గత 100 సంవత్సరాలకు పైగా జరుగుతున్నాయని అందులో భాగంగా నంద్యాల



లయన్స్ క్లబ్ కూడా 50 సంవత్సరాలకు పైగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నదని, భవిష్యత్తులో కూడా నంద్యాల లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘంతో కలిసి దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు.

# కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు.

## -మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 13:



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందాలు, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కోడిపందాలు,పేకాట నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జూదం అనే వ్యసనం ప్రజల యొక్క జీవితాలను నాశనం చేస్తుందని, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించమని అన్నారు.మండల ప్రజలు ఎవ్వరూ ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పకుండా సంతోషంగా మీ కుటుంబాలతో పండుగ జరుపుకోవాలని ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# విద్యుత్ వైర్లకు దూరంగా వెళ్లి గాలిపటాలు వేయాలి.

(కౌతాళం):-
కౌతాళం విద్యుత్ ఏ ఈ నరసన్న మాట్లాడుతూ మండల ప్రజల ప్రతినిధులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే సంక్రాంతి సందర్భంగా పిల్లలు గాలిపటం ఎగరవేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలు తల్లిదండ్రులకు కోరారు.విద్యుత్ వైర్లకు దూరంగా వెళ్లి గాలిపటాలు వేయాలని తెలియజేశారు ఈ సంక్రాంతి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

# పాణ్యం నియోజకవర్గంలో జయహో బీసీ గర్జన.

ఆంధ్ర ప్రగతి కల్లూరు జనవరి 13:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు శనివారం నాడు కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యం లో జయహో బిసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ గౌరు వెంకట రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పాల్గొన్నారు.ఈ బిసి గర్జన కార్యక్రమం లో నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున, పాణ్య%శీ% నియోజకవర్గ బీసీ సేల్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్,బీసీ సేల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ



పల్లె నాగిరెడ్డి,కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వాకటి మాదేశ్,తడకనపల్లే సర్పంచ్ సహారా బీ,పెద్దటేకురు సర్పంచ్ పద్మావతి,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ యన్ వి రామకృష్ణ,కల్లూరు అర్బన్ ఉపద్యాక్షుడు పెద్ద బీచు పల్లి,ధనుంజయ,జిల్లా కార్యదర్శి కేతురు మదు, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్,ఉలిందకొండ ఇవి రమణ,రంగ స్వామి రెడ్డి,కరీం,శ్రీకాంత్,వెంకటేశ్వర్లు,వాల్మీకి సాధికార కమిటీ బోయ రామకృష్ణ,బోయ గోవిందు,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, జనసేన పార్టీ సలాం బాషా,రాజు, ఈడిగ అమరనాథ్ గౌడ్,రాష్ట కార్యదర్శి వలసల రామకృష్ణ,బెస్త సాధికార పీజీ వెంకటేశ్వర్లు, లింగాయత్ కమిటీ అధ్యక్షులు శివ రాజ్,జిల్లెల శ్రీరాములు,వడ్డెర కమిటీ తిరుపాలు,చిన్నటేకురు రామాంజనేయులు,శేషగిరి, హు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'



(చిప్పగిరి):
మండలంలోని చిప్పగిరి, బంటనహాల్ గ్రామాల్లో శనివారం 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమం ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 పథకాలను వక్తలు వివరించారు ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీడీఓ సి.వి.కొండయ్య, ఉపాధి వైయస్సార్ క్రాంతి పథం (వెలుగు) ఏపీఎం నాగార్జున, చిప్పగిరి, బంటనహాల్ పంచాయతీ కార్యదర్సులు నారాయణస్వామి, ప్రమీల, చిప్పగిరి పి హెచ్ సి సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జంపింగ్ జపాంగ్స్‌లో ఎవరెవరు కోవర్టులు..??

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 13: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కోవర్టులనే పేరు మారుమోగిపోతోంది. ఓ పార్టీకి అత్యంత విధేయం అనుకున్న వారు కూడా గుడ్ బై చెప్పి ఇతర పార్టీల్లో చేరిపోతున్నారు. వారు కోవర్టులేమో అన్న అనుమానం చాలా మందికి వస్తోంది. కానీ పార్టీలోకి వస్తున్నారు వారి వల్ల ఉపయోగం ఉంటుంది కాబట్టి సర్దుకుపోతున్నారు. టీడీపీలోకి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రావడాన్ని చాలా మంది నమ్మలేకపోయారు. కానీ టీడీపీలోకి వచ్చాక ఆయన తీరు చూస్తే%ౌా% బాగా గాయపడి వచ్చాడని స్థిర అభిప్రాయానికి వచ్చారు. ఇప్పుడు ఎన్నికలకు ముందు ఇంకా చాలా జంపింగ్స్ జరుగుతున్నాయి. వైసీపీ నుంచి ఆశ్చర్యకరమైన ముఖాలు టీడీపీలోకి వస్తున్నాయి. వారి వల్ల ఉపయోగం ఉంటుందని అనుకుంటే టీడీపీ ఆహ్వానిస్తోంది. అదే సమయంలో టీడీపీ టిక్కెట్ లేదని చెప్పిన కేశినేని నాని వైసీపీలో చేరిపోయారు. ఆయన ప్రజారాజ్యంలో టీడీపీ కోవర్టుగా పని చేశారన్న ఆరోపణలు గతంలో ఉన్నాయి. కానీ ఆయన వ్యవహారశైలి చూస్తే.. ఏ పార్టీలో ఉన్నా అందరికీ కోవర్టుగానే కనిపిస్తారని చెప్పక తప్పదు. ఇప్పుడు టీడీపీలోకి వెల్లువలాగా ఎమ్మెల్యేలు రానున్నారు. టిక్కెట్లు ఖరారు చేసిన వారు కూడా రావడానికి ఆసక్తి చూపడం ఇక్కడ విశేషం. కోవర్టులుగా వచ్చినా పార్టీ అధికారంలోకి వస్తే ఒక్కరు కూడా దారి తప్పే అవకాశం లేదు. కానీ.. ఈ లోపు మపార్టీ నుంచి కీలక సమాచారం ఏమైనా త నపార్టీకి పంపుతారేమోన్నన సందేహాలు పార్టీ నేతలకు ఉన్నాయి. ఫిరాయింపుల ద్వారా వచ్చే వారికి పెద్దగా అవకాశం కల్పించాలని టీడీపీ, జనసేన అనుకోవడం లేదు. తప్పనిసరిగా గెలుస్తారనుకుంటే మాత్రమే .. సీట్లు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. టీడీపీలో



చేరేందుకు చాలా మంది ఉన్నా%ౌా% వైసీపీలో చేరే వారు కనిపించడం లేదు. టిడీపీ టిక్కెట్లు ప్రకటించిన తర్వాత కూడా చేరుతారన్న గ్యారంటీలేదు. వైసీపీ గెలుస్తుందన్న సెంటిమెంట్ కానీ నమ్మకం కానీ నాలుగైదు శాతం కూడా లేకపోవడంతో.. ఏదో ఒకటి టీడీపీలో ఉందామనుకునేవారే ఎక్కువ.

# డి.ఎస్.ఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కె.టి.ఆర్

కూకట్ పల్లి:
హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఈ సంవత్సరంతో పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ 2024 క్యాలెండర్ తెలంగాణ ఐ.టి.శాఖ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.టి.ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.టి.ఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిరిసిల్లలో నాతో పాటుగా ముందు నడిచిన ఎస్.ఆర్.ఆర్.ఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులు అని, ఉద్యమ గుర్తు చేసుకున్నారు, సాంకేతిక విద్యార్థుల కోసం రాజన్న సిరిసిల్లలో జేఎన్టియూ కళాశాల ను తీసుకరవడం జరిగింది అని గుర్తు చేశారు, అదేవిధంగా డి.ఎస్.ఎఫ్ స్థాపించిన నుండి ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం డి.ఎస్.ఎఫ్ వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు, పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం వారి సంక్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా జేఎన్టియూ విద్యార్థి సంఘాల నేత, డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ కె. టి.రామన్న సాంకేతిక విద్యార్థుల కోసం సిరిసిల్లలో జేఎన్టియూ కళాశాల ఇంజనీరింగ్ స్టార్ట్ చెయ్యడం జరిగిందని అన్నారు. విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించి, దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ముందు ఉండాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముందు వరుసలో ఉండి కొట్లాడిన పాలిటెక్నిక్ విద్యార్థులు, తెలంగాణ వచ్చిన తర్వాత వారి సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ జేఎన్టియూ ఇంచార్జ్ అభిషేక్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ(ఎం జి యూ) ఇంఛార్జ్ టకుమాళ్ళ ప్రదీప్, ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) ఇంచార్జ్ మాసం శ్యామ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్సియూ) ఇంఛార్జ్ రేణిగుంట్ల సందీప్, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చింతల అఖిల, సోను తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతం ఆల్ ఫ్రెడ్ రాజు సేవలు

ఎమ్మిగనూరు
ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఏ.ఐ.సి.సి రాష్ట్ర కార్యదర్శి మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు మతసామరస్యాన్ని కాపాడుతూ కుల మతాలకు అతీతంగా అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన సేవలు మంత్రాలయం నకు ఎంతో అవసరమని మంత్రాలయం శ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు పేర్కొన్నారు రాఘవేంద్ర స్వామి మఠం నందు డా. మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు మైసూర్ కు చెందిన శ్రీనివాస కళ్యాణ సేవా సమితి సప్తర్షి సౌహార్ద పట్టిన కో-ఆపరేటివ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పీఠాధిపతి చేతుల మీదగా 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా పీఠాధిపతి డా. మల్లెల ఆల్ఫ్రెడ్ రాజును శాలువా కప్పి పూలమాలవేసి మెమెంటో అందజేసి మంత్రోచ్ఛరణాలు చేసి ఆశీస్సులు అందజేశారు ఆల్ ఫ్రెడ్ రాజు క్రైస్తవుడు అయినప్పటికీ బ్రాహ్మణుడైన తన మిత్రుడు గురురాజ తో స్నేహం కలిగి ఉండడంతో బ్రాహ్మణులలో మంచి పేరు తెచ్చు కొన్నారని తెలిపారు పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో విప్రభాండ్ పేరుతో వెంచర్ వేసి బ్రాహ్మణులకు సులభతరంగా సరసమైన ధరలకు ప్లాట్లు ఇచ్చారని 2009 లో వరదలు సంభవించి మంత్రాలయం నీట మునిగి అతలాకుతలమైనప్పుడు ఆల్ ఫ్రేడ్ రాజు వద్ద ఉండి వరద బాధితులకు అందించిన సహాయం పుణ్యగడ్డ మంత్రాలయం ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని గుర్తు చేశారు మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు కుల మతాలకు అతీతంగా సేవలను మరింతగా విస్తరింపజేసి మన మతం మన తత్వం మానవత్వం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయనకు గురు రాఘవేంద్ర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ



ఉంటాయన్నారు. ఆల్ఫ్రెడ్ రాజు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో దీర్ఘాయుష్యుడుగా వర్ధిల్లాలని వేద పండితుల మధ్య దీవించారు. ఈ కార్యక్రమంలో మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్ మిత్రబృందం గురు రాజ్, యం ఎస్. బసవన్న, సుబ్బన్న, రంగా రావు బి.ఆర్.నగేష్, రాధా కృష్ణ పి మహా దేవప్ప తదితరులు పాల్గొన్నారు

# గడప గడపకు అయోధ్య అక్షితలు

కూకట్ పల్లి:
ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఆలయ ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్ట్ ఆదేశానుసారం కేపీహెచ్ బి కాలనీ శ్రీ వెంకటేశ్వర బస్తి ఆధ్వర్యంలో గడప గడపకు అయోధ్య రాముల వారి అక్షితల వితరణ కార్యక్రమములో భాగంగా 2వ ఫేస్ ఎం ఐ జి లలో గడప గడపకు వెల్లి అక్షతలను ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమములో రామభక్తులు కట్టా నరసింగరావు, సత్తిరాజు, ఏనూతుల మహేష్, కొల్లా శంకర్, రఘురామ్, కట్టా సుజాత, కట్టా శ్రావణి, కట్టా శేషమ్మ, కట్టా గౌతమి, వరలక్ష్మి, రమాదేవి, తిరుపతిరావు, చింతా వైకుంతం, ఆరవీటి జనార్ధన రావు, కుమారి సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 25 నుంచి సీఎం జగన్ ఆట మొదలు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 13 : ఏపీలో ఎన్నికల రాజకీయం హీటెక్కుతోంది. సీఎం జగన్ తన పార్టీ అభ్యర్దుల ఖరారు ప్రక్రియ వేగవంతం చేసారు. పలు నియోజకవర్గాల్లో ఇంఛార్జ్ లను మారుస్తున్నారు. గెలుపే ప్రామాణికంగా సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్దులను ఎంపిక చేస్తున్నారు. ప్రతిపక్షాలు పొత్తు ఖరారైనా ఎన్నికల కసరత్తు ప్రారంభించ లేదు. సీఎం జగన్ ఇక పార్టీ కేడర్ తో వరుస సమావేశాలకు నిర్ణయించారు. అదే విధంగా ఇక ప్రజల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ అభ్యర్దుల ఎంపిక తుది కసరత్తు చేస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఇక, ఈ నెల మూడో వారం నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించాలని భావిస్తున్నారు. జనవరి 25వ తేదీ నుంచి ప్రజల్లో ఉండాలని సీఎం జగన్ డిసైడ్ అయ్యారు. ప్రతీ పార్లమెంట్ పరిధిలో పార్టీ కేడర్ తో స్వయంగా జగన్ సమావేశాలు నిర్వహించనున్నారు. అయిదేళ్ల కాలంగా ప్రభుత్వం ఏరకంగా పాలన చేసిందీ..పార్టీలో నిర్ణయాలు..ఎన్నికల కార్యాచరణ గురించి ముఖ్యమంత్రి పార్టీ కేడర్ కు వివరించనున్నారు. ఉత్తరాంధ్ర నుంచి ముఖ్యమంత్రి జగన్ ఈ సమావేశాలు ప్రారంభించనున్నారు. కేడర్ ను ఎన్నికలకు సమాయత్తం చేయటంతో పాటుగా పార్టీ పరంగా అందరినీ ఐక్యంగా పని చేసేలా సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు.



రోజుకు రెండు జిల్లాల చొప్పున ముఖ్యమంత్రి కేడర్ మీటింగ్స్ నిర్వహించేలా కార్యాచరణ సిద్దం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో అభ్యర్దుల ఎంపిక వెనుక కారణాలు వివరించి గెలుపు బాధ్యత తీసుకోవాలని సూచించనున్నారు. సిట్టింగ్ లను మార్చిన నియోజకవర్గాల్లో సీట్లు కోల్పోయిన వారికి భవిష్యత్ లో ఇచ్చే ప్రాధాన్యత ఈ సమావేశాల్లోనే జగన్ కార్యకర్తల సమక్షంలో వెల్లడించనున్నారని చెబుతున్నారు. ఇక..కొత్త మేనిఫెస్టోల రూపకల్పన పైన జగన్ ఈ నెలాఖరులోగా కమిటీ ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. 209 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో 96 శాతం హామీలను అమలు చేసిన విషయాన్ని వివరిస్తూనే..వచ్చే ఎన్నికల హామీలు..మేనిఫెస్టోల పైన నిర్ణయం చేయనున్నారు. ఇక, ప్రతిపక్షాలు పొత్తులు, సీట్ల లెక్కల వేళ ఆ పార్టీల్లో మరింత గందరగోళం ఏర్పడుతుందని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు. జగన్ ఈ సారి సీట్ల ఖరారులో అమలు చేస్తున్న సామాజిక న్యాయం.. అమలు చేసిన సంక్షేమం తమకు కలిసి వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తనకు వ్యతిరేకంగా అందరూ ఏకమై ఎన్నికల బరిలోకి దిగుతున్న సమయంలో..జగన్ ప్రచారంతో ఎలాంటి సరళితో ముందకు వెళ్తారు.. ప్రతిపక్షాలను టార్గెట్ చేసేందుకు ఏ అస్త్రాలను ప్రయోగిస్తారానేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

# అన్ని పార్టీలు రాయలసీమకు ద్రోహం చేశాయి..

## - ప్రజల చైతన్యం ద్వారానే సీమ సమస్యల పరిష్కారం

నందికొట్కూరు జనవరి 13 పట్టణంలోని పాత బస్ స్టాండ్ లో ఉన్న జై కిసాన్ పార్క్ లో ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం రాయలసీమ నీటి ప్రాజెక్టులు – భవిష్యత్ కార్యాచరణ" అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ బీ .సి . సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు కురుమూర్తి అధ్యక్షత వహించగా ఈ సదస్సుకు వక్తలుగా విరసం బాధ్యులు పాణి, రాయలసీమ విద్యా వంతుల వేదిక కో కన్వీనర్ భాస్కర రెడ్డి, కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,దశాబ్దాల తరబడి రాయలసీమ అన్యాయానికి, మోసానికి గురై పోతూవుందని, అధికారంలోకి వచ్చిన అన్ని పార్టీలు రాయలసీమకు ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వందల టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుందనీ, అన్ని ప్రభుత్వాలు రాయలసీమ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తూవున్నాయని, ఫలితంగా రాయలసీమలో కరువులు, వలసలు వున్నాయని, నందికొట్కూరు ప్రాంతం నుండే అన్ని ప్రాజెక్టులకు నీరు వెళ్తూ వున్నా, ఈ ప్రాంతం లోనే పంటలకు సాగునీరు లేదని, ఎన్నో త్యాగాలు చేసిన ఈ ప్రాంతం యువతకు ప్రస్తుతం ఉపాధులు లేవన్నారు. తక్షణమే రాయలసీమ పెండింగ్ ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలని, గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలను పూర్తి చేయాలని, నీటి కేటాయింపులు వున్న అర్ డి ఎస్ కుడి కాలువ, వేదవతి ప్రోజెక్టు నిర్మాణాలను చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సమాఖ్య జిల్లా కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా కార్యదర్శి రఘురామమూర్తి, డీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు కిషోర్, నారాయణ, చిన్న, ఆనంద్ ఇతర రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు

# చంద్రబాబు పవన్ కళ్యాణ్ కీలక భేటీ..

వచ్చే ఎన్నికలకు తెలుగుదేశం జనసేన పొత్తు పెట్టుకోవడం తెలిసిందే.ఈ సందర్భంగా సీట్ల సర్దుబాటు ఇంకా ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోపై రెండు పార్టీలకు చెందిన నాయకులు మొన్నటి వరకు మంతనాలు జరుపుతూ వస్తున్నారు. అయితే సంక్రాంతి పండుగ నేపథ్యంలో నేడు ఉండవల్లిలో చంద్రబాబు నివాసానికి పవన్ కళ్యాణ్ రావడం జరిగింది. చంద్రబాబు ఇంటిలోనే పవన్ కోసం డిన్నర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పవన్ వెంట నాదెండ్ల మనోహర్ కూడా రావడం జరిగింది.వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి మేనిఫెస్టో, అభ్యర్థుల ఎంపికపై వీరు చర్చించనున్నారు. చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ భేటీ ఏపీ రాజకీయాలలో సంచలనంగా మారింది. ఇదిలా ఉంటే సంక్రాంతి పండుగకు తెలుగుదేశం జనసేన పార్టీలకు సంబంధించి ఉమ్మడి అభ్యర్థుల లిస్ట్ విడుదల చేయటానికి ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా రేపు భోగి వేడుకలలో చంద్రబాబు కలిసి పాల్గొంటారని జనసేన తెలిపింది.
రాజధాని గ్రామం మందడంలో "తెలుగు జాతికి స్వర్ణయుగం సంక్రాంతి సంకల్పం" పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొంది. అంతేకాదు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగిమంటల్లో వేస్తారని.. అనంతరం ఇద్దరు నాయకులు రైతులతో మాట్లాడనున్నారు.

# నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

(చిప్పగిరి):
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భోగి పండుగ నాడు ఆదివారం మండలంలోని గుమ్మనూరు గ్రామంలో మంత్రి గుమ్మనూరు జయరాం నివాసం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి,రెండవ, మూడవ బహుమతులు అందజేస్తామన్నారు. కావున గ్రామానికి చెందిన మహిళలు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

## - ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

(ఆలూరు ప్రతినిధి):
అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శనివారం ఆలూరులో అంగన్వాడీలు చేపట్టిన 33వ రోజు సమ్మె కు సంపూర్ణ మద్దతిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏ లకు లక్షలాది రూపాయల వేతనాలు,టిఏ,డిఏ,అలవెన్స్ లు,పెన్షన్ లు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులున్నాయి.. కానీ చాలీ చాలని వేతనాలతో నిత్యావసర ధరలు,కరెంట్, బస్సు,కూరగాయల ధరలు పెరిగి అప్పులతో నెట్టుకొస్తున్న అంగన్వాడీ కార్మికులకు మాత్రం కనీస వేతనాలు పెంచడానికి డబ్బులు లేవని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.



పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్నారే తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు,పెన్షన్ 50 శాతం ఇవ్వాలని,మినీ అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీలో విలీనం చేయాలని, వర్కర్లకు, హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు క్రిష్ణ,షాకీర్,గోవర్ధన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బాలరంగమ్మ,భారతి, లక్ష్మీ,సరస్వతి,సుజాత,ప్రభావతి,పుష్పవతి,వెంకటలక్ష్మి ఆలూరు ప్రాజెక్టు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు.

# పెళ్లి ఆహ్వానమా.? అన్న ఓటమి కోసమా..??

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 13:
టీడీపీ అధినేత చంద్రబాబుతో కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల భేటీ అవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన కొడుకు వివాహ ఆహ్వానం అందజేయడానికే చంద్రబాబుని కలిసానని షర్మిల అంటున్నారు.అయతే దాదాపు 20 నిమిషాల పాటు సాగిన వారి భేటీలో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తెలుగు రాజకీయాల్లో చంద్రబాబు, షర్మిల భేటీ చర్చనీయాంశంగా మారింది. గతంలో తన తండ్రికి రాజకీయ ప్రత్యర్థిగా ఉంటూ, తన అన్న కోసం ప్రచారం చేసిన సమయంలోనూ టార్గెట్ గా ఉన్న చంద్రబాబును ఇవాళ కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల కలవటం వైసీపీ శ్రేణులకు మింగుడు పడుతున్నట్లు కనిపించడం లేదు.
తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సోదరి వైఎస్ షర్మిల తాజాగా చంద్రబాబు నివాసంలో కలిశారు. గతంలో వైఎస్ హయాంలో ఆయనకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు. ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్‌కి ప్రధాన ప్రత్యర్థి అయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో జగన్ తరపున ప్రచారం చేసిన షర్మిల సైతం చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. బైబై బాబు అంటూ పెద్ద ఎత్తున స్లోగన్స్ వినిపించారు.
అలాంటి షర్మిల తాజాగాచంద్రబాబు ఇంటికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహానికి హాజరు కావాలని వైఎస్ షర్మిల ఆహ్వానించారు. వీరిద్దరి భేటీ రాజకీయ వర్గాలలోను, ప్రజలలోను ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్న క్రమంలో షర్మిల భేటీ ఉత్కంఠ రేపుతోంది. షర్మిల స్వయంగా చంద్రబాబును ఆయన సతీమణి భువనేశ్వరి కుమారుడు లోకేష్‌లను రాజారెడ్డి వివాహానికి ఆహ్వానించిన ఆమె తర్వాత మీడియా ముందు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించాను అని తెలిపారు. ప్రతి విషయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో వివాహానికి చంద్రబాబు వస్తానని చెప్పారని.. తమ భేటీలో దివంగత వైఎస్‌తో తనకున్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారని షర్మిల పేర్కొన్నారు.
ఎన్నికలలో కాంగ్రెస్ ఏ బాధ్యత అప్పగించినా, తాను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానని వైయస్ షర్మిల స్పష్టం చేస్తున్నారు. కావాలని ప్రతీది రాజకీయం చేస్తున్నారని పేర్కొన్న షర్మిల క్రిస్మస్ పండుగ సందర్భంగా చంద్రబాబుకు, లోకేష్ కు స్వీట్లు పంపామని కేటీఆర్ కు, కవితకు, హరీష్ రావుకు కూడా స్వీట్లు పంపామని చెప్పుకొచ్చారు. ప్రతి విషయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.
ఏదేమైనా షర్మిల వెళ్లి చంద్రబాబును కలవడంతో వైసీపీ శ్రేణులు ఉలిక్కిపడుతున్నాయి. షర్మిల కాంగ్రెస్ లీడర్‌గా ఏపీ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇస్తుండటమే వారికి మింగుడుపడటం లేదు%ా% షర్మిల కాంగ్రెస్ బాట పట్టకుండా చేయడానికి వైసీపీ అధిష్టానం రాయబారాలు నడిపిందని.. అవి ఫలించలేదన్న ప్రచారం ఉంది. ఆ క్రమంలో షర్మిల ఢిల్లీ వెళ్లి రాహుల్‌గాంధీ, సోనియాల సమక్షంలో వైసీపీలో చేరిపోయారు. అప్పటికే ఆ క్రిస్టమస్ పండుగ సందర్భంగా నారా లోకేశ్‌కు గిఫ్ట్ పంపారు. దానిపై వైసీపీ నేతలు నానా రాద్ధాంతం చేశారు. ఇక ఇప్పుడు ఏకంగా చంద్రబాబు ఇంటికి వెళ్లి కొడుకు పెళ్లికి ఆహ్వానించడంతో తెగ ఉడికిపోతున్నారంట.
అయితే చంద్రబాబుకు తనకు ఎటువంటి రాజకీయ సంబంధాలు లేవని చెప్పిన షర్మిల.. ఎవరు ఏ పార్టీలో ఉన్నా ప్రజల సేవ చేయడం కోసమే ఉన్నామని చెప్తున్నారు. తామంతా ప్రజల కోసమే ఉన్నామని చెప్పడం ద్వారా ఆమె టీడీపీతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్న సంకేతాలు ఇచ్చారని కొందరు భావిస్తున్నారు. ఏది ఏమైనా షర్మిల వెళ్లిచంద్రబాబుతో భేటీ ఇప్పుడు ఏపీ రాజకీయాలలో కీలక మార్పులకు సంకేతంగా చెప్పొచ్చని అంచనా వేస్తున్నారు.



ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు రంజుగా తయారయ్యాయి.. ఎన్నికలకు టైమ్ దగ్గర పడుతుంటే, కొత్త కొత్త ఎత్తుగడలు తెరపైకి వస్తున్నాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన కామెంట్స్ రాజకీయంగా హాట్ టాపిక్ అయ్యాయి. డైరెక్టుగా అనకపోయినా షర్మిల, చంద్రబాబు వదిలిన బాణం అనే అర్థం వచ్చేలా ఆయన వ్యాఖ్యానించారు. షర్మిలకు ఎక్కడి నుంచైనా పోటీ చేసే హక్కు ఉందని.. షర్మిల కాంగ్రెస్‌లో చేరడం వెనక టీడీపీ అధినేత చంద్రబాబు హస్తం ఉన్నట్లు కనిపిస్తోందని.. ఆమె కాంగ్రెస్‌లో చేరడం వల్ల వైసీపీకి ఎలాంటి నష్టం లేదని.. ఏపీలో కాంగ్రెస్‌కి భవిష్యత్తు లేదు, ఆ పార్టీని మేము పట్టించుకోబోమని సజ్జల వ్యాఖ్యానించారు.
నిజంగా షర్మిల అడుగుల వెనక చంద్రబాబు ఉన్నారా అంటే క్లారిటీ కనిపించదు. కానీ.. జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తే, ఇదే నిజమనిపిస్తోందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. చంద్రబాబు అనూహ్యమైన ఎత్తుగడ వేశారనే చర్చ జరుగుతోంది. రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రకారం.. ఏపీలో టీడీపీ ఓటు బ్యాంకు చెదిరిపోకుండా అలాగే ఉంది. మరోవైపు జనసేనకు కాపు వర్గం ఓటు బ్యాంకు అండగా నిలుస్తోంది%ా% ఇలాంటి తరుణంలో వైసీపీని ఎన్నికల్లో ఓడించాలంటే, రెడ్డి వర్గంతో పాటు క్రిస్టియన్ ఓటు బ్యాంకును చీల్చాల్సి ఉంటుందని చంద్రబాబు భావించి. అందుకే షర్మిలను కాంగ్రెస్‌లో చేర్పించారని వైసీపీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.. ఆమె ఏపీ కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు చేపడితే.. వైసీపీ వైపు మళ్లిన కాంగ్రెస్ ఓటుబ్యాంకులో కూడా చీలక వస్తుందని.. అలా వైసీపీ ఓటు బ్యాంకును చీల్చడమే అసలు వ్యూహమని వైసీపీ వర్గాలు అంటున్నాయి.
షర్మిల వెనక టీడీపీ ఉంది కాబట్టే.. ఇటీవల ఆమె క్రిస్టమస్ గిఫ్టును నారా లోకేష్‌కి పంపారని.. తెలంగాణలో అందుకే కాంగ్రెస్‌కి మద్దతిస్తూ ఆమె ఎన్నికల్లో పోటీ చెయ్యలేదనీ.. తద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు పరోక్ష సాయం చేశారని. దాని వెనక కూడా చంద్రబాబు వ్యూహం ఉందనే ప్రచారం తెరపైకి వస్తోంది. అన్న జగన్‌పై వ్యతిరేకతతో ఉన్నషర్మిల %ా% జగన్‌తో సన్నిహితంగా ఉండే కేసీఆర్‌ను ఓడించడానికి తనవంతు ప్రయత్నం చేశారంటున్నారు .. ఏదేమైనా షర్మిల ఎంట్రీతో జగనన్న వదిలిన బాణం రివర్స్ అయింది. ఇక ఇప్పుడు ఏపీ పాలిటిక్స్‌లో ఎలాంటి ట్విస్ట్‌లు చోటు చేసుకుంటాయో చూడాలి.